# రైతు బజార్ లను సద్వినియోగం చేసుకోవాలి





**- కేంద్రంను ప్రారంభించిన జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, ఎరిక్షన్ బాబు**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్ 17)

రైతు బజార్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ అనుసంధాన మైన నూతనంగాఏర్పాటు చేసిన రైతు బజార్ ను జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని రైతాంగం, తాము పండించిన పంటలను నేరుగా వారికి కేటాయించిన షాపుల లో అమ్మకాలు చేసుకున్న దానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన విధంగా చర్యలు చేపట్టిందన్నారు. రైతు బజార్ల ద్వారా సంబంధించే రైతాంగం నేరుగా వాటిని ప్రజల దరి చేర్చే విధంగా చర్యలు చేపట్టిందని వీటిని నియోజకవర్గ రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మండల ప్రజలు రైతు బజార్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ మండలంలోని రైతు సంఘం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతుబజార్లను సద్వినియోగం చేసుకోవాలని అలాగే వారు పండించిన పంటలను రైతు బజార్లలోనే అమ్మకాలు చేపట్టాలని సూచించారు అలాగే త్వరలోనే దోర్నాలలో సైతం రైతు బజార్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని సంబంధిత అధికారులతో ఈపాటికి చర్చించినట్లు ఆయ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఉపేంద్ర కుమార్, మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, అధికారులు, రైతులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

డిసెంబర్ : 18 బుధవారం సంపుటి : 28 సంచిక : 296


## ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించేందుకు

# రూ.43 కోట్లతో ప్రతిపాదనలు

**- లబ్దిదారులతో సమావేశంలో ఎమ్మెల్యే కందుల**




అగ్ని న్యూస్, మార్కాపురం(డిసెంబర్ 17):

పట్టణ శివారు ప్రాంతం లో ఉన్న ఇందిరమ్మ కాలనీకి మంచి రోజులు రాబోతున్నాయి. గతంలో నిరాదరణకు గురైన ఇందిరమ్మ

2లో

# సైనికుల సంక్షేమానికి కృషి చేస్తా

**- మన ప్రాంత సైనికులు సరిహద్దుల్లో ఉండడం నియోజకవర్గానికే గర్వకారణం**

**- ఎమ్మెల్యే ముత్తుముల**





అగ్ని న్యూస్, కంభం (డిసెంబర్ 17):

దేశ సైనికుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. కంభం పట్టణంలోని ప్రభుత్వ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన కంభం మాజీసైనికుల కార్యాలయాన్ని మంగళవారం ఉదయం అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలకు తెగించి సేవలు అందించే సైనికులు ఉండటం మన గిద్దలూరు నియోజకవర్గానికే గర్వ కారణం అన్నారు. ఇటీవల కాలంలో జమ్మూలో తాను ప్రాణాలు కోల్పోతాడని తెలిసి కూడా, మరో 30 మంది ప్రాణాలు కాపాడిన అమర వీరుడు మన రావిపాడు గ్రామానికి చెందిన వరికుంట్ల వెంకట సుబ్బయ్య అని, వారి ప్రాణ త్యాగం దేశానికే గర్వ కారణమని, అమరులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ప్రకాశం జిల్లాలోనే అత్యధికంగా దేశ సైనికులు గిద్దలూరు నియోజకవర్గంలో ఉన్నారని, వారి సంక్షేమానికి, అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని గిద్దలూరు నియోజకవర్గంలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల జిల్లా వెల్ఫేర్ అధికారిని రజిని కుమారి, మాజీ సైనికులు, తెలుగుదేశం నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

**- హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం**

**- బీజేపీ నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**



2లో

## ఇందిరమ్మ కాలనీలో మౌళిక వసతులు కల్పించేందుకు రూ.43 కోట్లతో ప్రతిపాదనలు

మొదటి పేజి తరువాయి

కాలనీ ఫేజ్-2ను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. ఇందు కోసం చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. స్థానిక ఇందిరమ్మ ఫేజ్-2 కాలనీలోమంగళవారం సాయంత్రం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ 2008 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోఇందిరమ్మ ఫేజ్-2ను ప్రారంభించారన్నారు. సుమారు 16 సంవత్సరాలు కావస్తున్నా కాలనీలో మౌళిక వసతులు ఏర్పాటు చేయకపోవడంతో నిర్మాణాలు నిలిచిపోయాయన్నారు.ముఖ్యంగా నీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సౌఖర్యాలు లేక పోవడంతో లబ్ధిదారులు ఇళ్లను మధ్యలోనే వదిలేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయంలో కాలనీ ఇురించి పట్టించుకున్న పాపానపోలేదన్నారు. చాలామంది కాలనీ దుస్థితిని తన దృష్టికి తీస కొచ్చారన్నారు. గత నెల చివర్లో తాను అధికారులతో కలిసి కాలనీలో పర్యటించానన్నారు. కాలనీని ఎలాగైనా అభివృద్ధి చేయాలని తాను ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులను కలిసి సమస్యలను తెలియ  జేశానన్నారు. ప్రధానంగా బేస్ మెంట్ స్థాయిలో నిలిచిపోయన ఇళ్లకు నూతన స్కీమ్ల ద్వారా బిల్లులు ఇవ్వాలని కోరానన్నారు. అందుకు అందరూ అంగీకరించారన్నారు. బేస్మెంట్సాయిలో గృహాలు నిలిచిపోయిన లబ్దిదారులు గతంలో తీసుకున్న బిల్లులు తిరిగి చెల్లిస్తే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.2.50 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. గతంలో బేస్మెంట్ నిర్మాణానికి రూ.16 నుంచి రూ.25 వేల వరకు బిల లు పొందారని అన్నారు. వాటిని తిరిగి చెల్లిస్తే వెంటనే నూతన నిర్మాణాలను ప్రారంభించుకునేందుకు వీలుకలుఇుతుందన్నారు. ఇందిరమ్మ ఫేజ్-2 కాలనీలో బేస్మెంట్సాయిలో నిలిచిపోయిన నిర్మాణాలు 267 ఉన్నాయన్నారు. అదే విధంగా రూఫ్ లెవల్లో నిలిచిపోయిన గృహాలు 90. శ్లాబ్ పూర్తిచేసుకున్న నిర్మాణాలు 531 ఉన్నాయన్నారు. వీరందరూ కొద్దిపాటి వ్యయం భరిస్తే నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. వీరిలో స్వయం సహాయక సంఘాలలో ఉన్న వాళ్లకు రూ.35 వేలు రుణం మెప్మా అధికారులు ఇస్తారన్నారు. ఆ మొత్తాన్ని వాయిదాల్లో చెల్లించుకోవచ్చన్నారు. ముఖ్యంగా కాలనీకి చెన్నరాయునిపల్లి నుంచి బీటీ రహదారిని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయించానన్నారు. అంతేకాక కాలనీలో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణానికి రూ.43 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఆ నిధులతో కాలనీని సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. లబ్దిదారులు తప్పకుండా గృహాలు నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, హౌసింగ్ డీఈ ఎ. పవన్కుమార్. టౌన్ ఏఈ సాయిచంద్, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పక్కలగడ్డ మల్లిఖార్జున్, మాలపాటి వెంకటరెడ్డి, కనిగిరి బాలవెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# ఛత్రపతి శివాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

అగ్ని న్యూస్,శ్రీశైలం (డిసెంబర్ 17):

ఛత్రపతి శివాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరిరామచంద్రారెడ్డి తెలిపారు. మహా పుణ్యక్షేత్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్బంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ అద్భుత యోధుడు, ధైర్యానికి , పరాక్రమానికి ప్రతీక అని, జీవితాంతం ధర్మానికి అంకితమై మరాఠా సామ్రాజ్య స్థాపనతో హిందూ స్వరాజ్యానికి బాటలు వేశారని అన్నారు. 17 ఏళ్ల చిరుప్రాయంలోనే యుద్ధం చేసి కోటలను గెలుస్తూ.. మొగలుల సామ్రాజ్యాన్ని ఎదిరించి వారి దురాగతాలకు చరమగీతం పాడారని గుర్తుచేశారు. ఛత్రపతి శివాజీ ధర్మానికి అంకితమై మధ్య యుగంలో హిందూ ధర్మాన్ని పరిరక్షించారని, అంతటి వీరుడి స్ఫూర్తి కేంద్రాన్ని పలుమార్లు సందర్శించానన్నారు. 1677 లో దక్షిణ భారత యాత్రలో భాగంగా శ్రీశైలానికి విచ్చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ శ్రీశైలంలో ధ్యానం చేశారని.. శివాజీ మహారాజ్ భక్తి, ధ్యానానికి మెచ్చి భ్రమరాంబ దేవి ఖడ్గం అందజేసిన విషయాన్ని నొక్కి చెప్పారు. ప్రతి హిందువు కూడా ఈ  స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించి ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క వీరత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అలాగే ఈ శివాజీ స్ఫూర్తి కేంద్రం గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం, జాతి, మత స్ఫూర్తికి దోహదపడుతూ,శివాజీ మహారాజ్ ధైర్య స్ఫూర్తిని స్మరించుకునేలాప్రోత్సహిస్తుందని కొనియాడారు కాగా ఛత్రపతి శివాజీ గొప్పతనాన్ని గురించి తెలియజేసినందుకు ప్రత్యేకంగా శివాజీ స్ఫూర్తి కేంద్రం ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమయాజులు నాగేశ్వర రావు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.  అలాగే మేనేజర్ వంశీకృష్ణ కు కూడా డాక్టర్ ఏలూరి దన్యవాదాలు తెలిపారు. ఈయన వెంట తెలంగాణ రాష్ట్ర నాయకులు ఉన్నారు.




# మార్కాపురం డివిజన్ పోలీస్ శాఖకు అత్యాధునిక డ్రోన్ పరికరం బహుకరణ

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 17):

పట్టణం లోని కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ అధినేత డా . కందుల గౌతమ్ నాగిరెడ్డి సుమారు 2 లక్షల ఖరీదు చేసే అత్యాధునిక  డి జే ఐ  ఎయిర్ 3 ఎస్ డ్రోన్ పరికరాన్ని పోలీసు శాఖ కు అందచేశారు. సియం నారా చంద్రబాబు విజన్ స్ఫూర్తితో , నవ్యఆంధ్ర కోసం వినూత్నమైన ఆలోచన సరళితో  ప్రేరణ పొంది, జిల్లా ఎస్.పి  ఏ.ర్ దామోదర్ సమక్షంలో మంగళవారం పరికరాన్ని అందచేశారు. జిల్లా క్రైమ్ సదస్సులో భాగంగా ప్రత్యేకంగా జిల్లా పోలీస్ యంత్రాంగం సమక్షంలో మార్కాపురం డి.ఎస్ .పి నాగరాజు, సీ.ఐ సుబ్బా రావు లకు డి జే ఐ  ఎయిర్ 3 ఎస్  డ్రోన్ బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.పి ఏ.ర్ దామోదర్ మాట్లాడుతూ అత్యాధునిక ఈ డ్రోన్ వల్ల చాల ఉపయోగాలు ఉంటాయని తెలియజేశారు. దీంట్లో కెమెరా అనుసంధానమైన రికార్డింగ్ సౌకర్యం , ఈదురుగాలు తట్టుకుని ,వర్షంలో కూడా చాల ఎత్తుకు ఎగరగలిగే సామర్థ్యం , కిలోమీటర్ల దూరం ప్రయాణించ గలిగే బాటరీ సామర్ధ్యంఉన్నాయని తెలిపారు.అత్యాధునికమైన ఈ డ్రోన్ వల్ల ట్రాఫిక్ వ్యవస్థ సరళీకృతం చేయడం , ట్రాఫిక్ జామ్ కంట్రోల్ చేయటంలో , పోలీస్ బందోబస్తు ఏర్పాటులో సమస్యలను అధిగమించడం , విగ్రహాల ఊరేగింపుల్లో ఎంతో ఉపయోగమని , దొంగతనాలను అరికట్టడంలో,ఆకతాయిలను నిలువరించడంలో, పొలాల్లో, నిషేధిత ప్రాంతాల్లో తాగుబోతులను అరికట్టడంలో , కాలేజి పిల్లలు తప్పుడు దారిలో ప్రయాణించడంలో అరికట్టడం  డ్రగ్స్ , గంజాయి కంట్రోల్ చేయడంలో , కొండల్లో  గుట్టలో మద్యం సేవించడం,అసాంఘిక కార్యక్రమాలు, గంజాయి సేవించడం, యాంటీ సోషల్ ఆక్టివిటీస్ అరికట్టడంలో చాల ఉపయోగ పడుతుందని తెలియజేసారు. డిఎస్పీ నాగరాజు మాట్లాడుతూ క్రైమ్ రేట్ కంట్రోల్ చేయడంలో పట్టణాల్లో, పల్లెటూర్లలో కూడా డ్రోన్ వాడతామని , డ్రోన్ వాడకంలో పోలీస్ వారందరూ నిష్ణాతులుగా ట్రైనింగ్ పొందారని తెలియజేసారు.ఈ సంధర్బంగా కందుల గౌతమ్ నాగి రెడ్డి మాట్లాడుతూ సమాజసేవా కార్యక్రమాల్లో మా కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని ,గతంలో పోలీస్ శాఖ వారి సహకారంతో మార్కాపూర్ డివిజన్ లో  500 మందికి ఉచితంగా గ్రహణ మొర్రి ఆపరేషన్లు చేశామని గుర్తుచేసుకున్నారు. ఎస్ పి దామోదర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మార్కాపురం పట్టణంలో 5కే, 10కే రన్ నిర్వహిస్తామని, డ్రగ్స్ రహిత సమాజం, డ్రగ్స్, గంజాయి వాడకం వల్ల అనర్ధాలు , సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ సందర్భంగా ఎస్.పి దామోదర్ ,అడిషనల్ ఎస్ .పి నాగేశ్వరరావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు,సీఐ సుబ్బా రావు,డా.కందుల గౌతమ్ నాగి రెడ్డిని ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదములు తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే   only soft copy

# గోగులదిన్నె, రాయవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్17):

మంగళవారం మండలంలోని గోగులదిన్నె, రాయవరం గ్రామాల యందు ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గోగులదిన్నె గ్రామంలో మిరప, రాయవరం గ్రామంలో కంది పంటను రైతులతో కలిసి సందర్శించడం జరిగింది.మిరపలో వచ్చే తెగుళ్లు, పురుగుల గురించి వాటి నివారణ గురించి, కందిలో మారుకా మచ్చల పురుగు దాని నివారణ గురించి తెలియజేసారు. తదుపరి గోగులదిన్నె, రాయవరం గ్రామాలలో గ్రామసభ నిర్వహించి రబీలో సాగుచేసిన పంటలను ఈ-పంటలో నమోదు చేపించుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో గోగులదిన్నె,రాయవరం వీ.ఏ.ఏ లు శివకుమార్, వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## విఆర్ఓ ల సంఘం మండల అధ్యక్షులు గా రమణ



అగ్ని న్యూస్, గిద్దలూరు (డిసెంబర్ 17):

ప్రకాశం జిల్లా విఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు వైపి రంగయ్య ఆధ్వర్యంలో గిద్దలూరు మండల వీఆర్వో సంఘం ఏర్పాటు చేశారు.మండల కమిటీ అధ్యక్షులుగా అరిగల వెంకట రామయ్య,ఉపాధ్యక్షులుగా అనురాజుల లక్ష్మి దేవి,కార్యదర్శిగా బిజ్జం రాజేశేఖరెడ్డి,సంయుక్త కార్యదర్శిగా దూదేకుల ఖాసిం వలి,కోశాధికారిగా సూర ఈశ్వర్ రెడ్డి, ఆర్గనైజర్లుగా కొండయ్య, వి. రమణ, యస్. రామయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు రంగయ్య మాట్లాడుతూ మండల విఆర్ఓ లకు నిత్యం అందుబాటులో ఉంటూ,వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.విఆర్ఓ లు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.నూతన కమిటీని రంగయ్య తదితరులు అభినందించారు.

# సుస్థిర అభివృద్దే ప్రధాన ధ్యేయం

### - ఎంపీడీఓ చక్రపాణి





అగ్నిన్యూస్,తర్లుపాడు(డిసెంబర్17):

సుస్థిర అభివృద్దే ప్రధాన ద్యేయమని ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ తెలిపారు.మంగళవారం మండల కేంద్రమైన తర్లుపాడులో గల మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్యక్షతన ఎంపిడిఓ ఆధ్వర్యంలో మండలంలోని వెల్ఫేర్, పంచాయితీ కార్యదర్శు లకు డిజిటల్ అసిస్టెంట్ లకు సుస్థిర అభివృద్ధి పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ మాట్లాడుతూ పేదరికాన్ని నిర్మూలించడం,ఆకలి బాధలను నివారించి ఆహార భద్రతను కల్పించి, పోషకత్వాన్ని మెరుగుపర్చడం,ఆరోగ్యసంరక్షణ, జీవన ప్రమాణాలు పెంపు, నాణ్యమైన విద్యలింగ సమానత్వం సాధించి మహిళా సాధికారతను పెంపొందించడంఅందరికీ తాగునీటి వసతిని కల్పించడం, పారిశుద్ధ్యాన్ని పెంపొందించడం సుస్థిర అభివృద్ధి ద్యేయం అని తెలిపారు. అనంతరం ఈపిఓఆర్డీ టీ సుకుమార్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి అంటే ప్రజలు ప్రతి కుటుంబం మంచి పని, ఆర్థిక వృద్ధి లో ఆర్థిక ఉత్పాదకతను పెంచడం, వనరుల సామర్థ్యాన్ని మెరుగుపరచడం, పూర్తి, ఉత్పాదకత ఉపాధిని సాధించడం, శ్రామిక యువత జనాభాను పెంచడం, బలవంతపు శ్రమను అంతం చేయడం, కార్మిక హక్కులను రక్షించడం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం పారిశ్రామికీకరణ, అభివృద్ధి చెందుతున్న దేశాలలో చిన్న-స్థాయి పరిశ్రమలు, సంస్థల యొక్క పెంపుదల, పరిశ్రమలను స్థిరంగా అందించడం, అన్ని పరిశ్రమలలో సాంకేతికతను మెరుగుపరచడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. అందరికీ సురక్షిత, సరసమైన గృహాలు, అందరికీ సురక్షిత రవాణా, స్థిరమైన పట్టణీకరణ, మానవ నివాస ప్రణాళిక, ప్రపంచ వ్యాప్తంగా సంస్కృతులను రక్షించడం, ప్రకృతి వైపరీత్యాల వల్ల మరణం నుండి పేదలు, బలహీనులను రక్షించడం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ బుర్రి చంద్రశేఖర్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ ప్రతాప్ రెడ్డి, హౌసింగ్ ఏ ఈ నిర్మల్ బాబు,ఏపియం రమేష్, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ కృష్ణ వేణి, పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమమే ఎన్డీయే ధ్యేయం

### - గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





అగ్ని న్యూస్,కంభం (డిసెంబర్ 17):

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించటంలో సచివాలయ ఉద్యోగులదే కీలక పాత్ర అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం సాయంత్రం కంభం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ప్రజల పట్ల ఉద్యోగులు బాధ్యతాయుతంగా ఉండాలని, అర్హులను గుర్తించి వారికీ ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను అందించటంలో వారధిలా పని చేయాలని సూచించారు. గ్రామ సచివాలయాల్లో ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ, మండల అధికారులు, మండల తెలుగుదేశం నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గోన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నడవడానికి వీలులేక నిస్సహాయస్థితిలో ఉన్న వీరశేఖర్ కి ట్రై సైకిల్ పంపిణీ



**- అమ్మ ఫౌండేషన్ టీం సభ్యుల సహకారంతో 10వ ట్రై సైకిల్ పంపిణీ**

అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్17):ఆరోగ్యరీత్యా ఏర్పడిన సమస్యల కారణంగా ఇటీవల కాలంలో కాళ్లకు ఆపరేషన్ జరిగి పూర్తిగా నడవలేని నిస్సహాయ స్థితిలో ఉన్న గిద్దలూరు పట్టణానికి చెందిన రాచకొండ వీరశేఖర్ కు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ట్రై సైకిల్ పంపిణీ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. గిద్దలూరు చెందిన రాచకొండ వీరశేఖర్ కు ఏర్పడిన అనారోగ్య సమస్యల కారణంగా వైద్యులు ఆయన కాళ్ళకు ఆపరేషన్ చేశారు. అయితే వీరశేఖర్ కొంతకాలం పాటు స్వతహాగా నడవలేని స్థితిలో ఉన్నారు. అతనికి ఇతరుల సహాయం లేదా ట్రై సైకిల్ అవసరం ఉన్నదని అప్పట్లో వైద్యులు తెలిపారని,ఆ మేరకు వీరశేఖర్ స్వతహాగా నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడన్న విషయాన్ని స్నేహితుల ద్వారా తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ వారి టీం కార్యవర్గ సభ్యుల సహకారంతో ట్రై సైకిల్ కొనుగోలు చేసి బాధితుడు వీరశేఖర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో దరిదాపు లక్ష రూపాయలు విలువగల పది ట్రై సైకిల్స్ కొనుగోలు చేసి వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేశామన్నారు. వికలాంగులతో పాటు ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నామని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. తన నిస్సహాయ స్థితిని తెలుసుకొని తనకు ట్రై సైకిల్స్ పంపిణీ చేసిన అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులకు వారి టీం సభ్యులందరికీ పేరుపేరునా వీరశేఖర్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ పందన బోయిన భూపాల్ , సభ్యులు బోనేని అనిల్ కుమార్ , బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఏపీలో 53 బార్లకు రీ నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం

(అగ్ని ప్రతినిధి, అమరావతి)

రాష్ట్రంలో 53 బార్ల వేలం కోసం ఏపీ ఎక్సైజ్ శాఖ రీ నోటిఫికేషన్ విడుదల చేసింది. నేటి నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ నెల 22 వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించేందుకు గడువుగా నిర్ణయించారు. ఈ నెల 23న దరఖాస్తులను పరిశీలిస్తారు. ఈ నెల 24 న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ వేలం నిర్వహిస్తారు. ఎంపికైన వారికి అధికారులు లైసెన్సులు జారీ చేయనున్నారు.



## ఆర్టీసీ ఉద్యోగులకు నైటౌట్ అలవెన్సులు

(అగ్ని ప్రతినిధి, అమరావతి)

ఎపియస్ ఆర్టీసీ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. దూర ప్రాంతాలకు వెళ్లే డ్రైవర్లు, కండక్టర్లకు రోజుకు రూ.150 చొప్పున నైటౌట్ అలవెన్సులు ఇవ్వాలని నిర్ణయించారు. గతంలో ఆర్టీసీ, కార్పొరేషన్గా ఉన్నప్పుడు ఈ అలవెన్సులు ఉండగా, వైసీపీ హయాంలో ప్రభుత్వంలో విలీనం చేయడంతో ఎత్తివేశారు. దాన్ని ఇప్పుడు తిరిగి అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. దీని వల్ల ఉద్యోగులకు నెలకు రూ.5 వేల నుంచి రూ.6 వేలు అదనంగా అందనున్నాయి.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




అగ్ని న్యూస్,ఒంగోలు (డిసెంబర్ 17):జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు షేక్ సైదా, పీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, పీసీసీ జనరల్ సెక్రటరీ ఈదా సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శ్రీరామ క్రిస్టోఫర్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ క్రీస్తు జీవితం ఆదర్శప్రాయం అని అన్నారు. ప్రజల క్షేమం కోసం ఆయన సిలువ మీద చేసిన బలియాగం ఎంతో బాధ కలిగించే అంశం అని అన్నారు. ప్రభువు మార్గంలోనే అందరూ ఇతరుల కోసం జీవిస్తే దేశం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ క్రీస్తు నేర్పిన ప్రేమ, క్షమించే గుణం కలిగిన నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అని అన్నారు. అతి కిరాతకంగా ఇందిరా గాంధీనీ, రాజీవ్ గాంధీని చంపిన వారిని కూడా క్షమించారాని గుర్తు చేశారు. క్రీస్తు నేర్పిన ప్రేమ, దయ, కరుణ వంటి గుణాలు కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాహుల్ గాంధీ కూడా ఇవే గుణాలు దేశమంతటా వ్యాప్తి చెందాలి అని, బిజెపి హింసాకాండకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీస్తు తన జీవితం ద్వారా ఏ విధంగా అయితే ప్రపంచ శాంతి కలగాలని కోరుకున్నారో, అదే విధంగా ప్రపంచ శాంతి కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందని అన్నారు. క్రైస్తవ్యం ప్రపంచ శాంతి నెలకొల్పడానికి మంచి మార్గము అని అన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ క్రీస్తు బోధన ద్వారా ప్రేరేప్రితం అయిన అనేక మంది మిషనరీస్ వివిధ దేశాల నుండి భారత దేశానికి వచ్చి బడుగు, బలహీన వర్గాల వారికి విద్యా,ఆరోగ్య సేవలు అందించారని, వారి సేవలు, క్రీస్తు జీవితం అందరికీ స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ ఛైర్మన్ కైపు వెంకట కృష్ణా రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందు నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణయ్య,హా ఉద్దండి మల్లికార్జున, ఉంగరాల శ్రీను, విజయేంద్ర బహుజన, మన్నం ప్రసన్న రాజు, తెలగతోటి బుజ్జి, బొడ్డు సతీష్, దాసరి రవి సుధీర్, రాజశేఖర్, పైనం మధు, రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, రమేష్ గిడియోన్, వేణు, యాకోబు లు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy



# సముద్ర నీటితో విద్యుత్ ఉత్పత్తి పై పార్లమెంటులో మాగుంట ప్రశ్న

అగ్ని న్యూస్, ఒంగోలు (డిసెంబర్ 17 )

దేశంలో సముద్ర నీటితో విధ్యుత్ ఉత్పత్తి సాధ్యత, అంచనాలు, ఆర్థిక సాధ్యత, ఉపయోగం, ఆదాయం, పరిశోధనఅభివృద్ధికి కేటాయించిన నిధులు, విధ్యుత్ ప్లాంట్ల పర్యావరణ ప్రభావం మరియు క్రొత్త ప్లాంట్ల పథకాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర పునరుత్పాదక శక్తి మరియు విధ్యుత్ శాఖ మంత్రి, శ్రీపాద్ నాయక్ సమాధానమిచ్చారు.సముద్రపు నీటి ఆటు పొట్ల శక్తిని విధ్యుత్ గా మార్చడమే టైడల్ ఎనర్జీ అని, బొగ్గు, చమురు ఇంధనాలు,గాలి, సౌరశక్తి వలె కాక ఖచ్చితమైన అంచనాలు వేయవచ్చునని తెలిపారు. అయితే ఈ విధ్యుత్ ప్లాంట్ల వలన లాభంపై అంచనా వేయలేదని, నిధులు ఏమీ కేటాయించలేదని మరియు సముద్ర నీటితో విధ్యుత్ ప్లాంట్ల ఏమీ ఏర్పాటుచేయలేదని తెలిపారు. దేశంలో సముద్ర నీటితో 12,455 మెగా వాట్ల విధ్యుత్ వుత్పత్తి మరియు సముద్ర అలల ఆటు పోట్లతో 41,300 మెగా వాట్ల విధ్యుత్ వుత్పత్తి సాధ్యతపై 2014 లో కేంద్ర విధ్యుత్ శాఖ అంచనా మాత్రం వేసిందని తెలిపారు. సముద్ర నీటితో విధ్యుత్ ఉత్పత్తికి కేంద్ర విధ్యుత్ మంత్రిత్వ శాఖకు 22 ప్రతిపాదనలు రాగా, 2 ప్రతిపాదనలు ఆమోదించడినవని తెలిపారు. క్రొత్త పునరుత్పాదక మరియు సముద్ర నీటితో విధ్యుత్ ఉత్పత్తి విస్తృత విస్తరణకు దేశీయ సాంకేతిక అభివృద్ధికి "పునరుత్పాదక శక్తి పరిశోధన మరియు సాంకేతిక అభివృద్ధి కార్యక్రమం క్రింద ఆర్థిక సహాయం ప్రభుత్వ సంస్థలకు 100 శాతం, ప్రైవేటు సంస్థలకు 70 శాతం అందించబడునని కేంద్ర మంత్రి తెలియజేశారు అని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

# టిడిపిలోకి ఆళ్ల నాని చేరికపై క్లారిటీ ఇచ్చిన ఏలూరు ఎమ్మెల్యే



(అగ్ని ప్రతినిధి, అమరావతి)

సిఎం చంద్రబాబు సమక్షంలో మాజీ మంత్రి ఆళ్ళ నాని, టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ విషయం పై ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పందించారు. టిడిపి అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహించి కట్టుబడి ఉంటాం అని అన్నారు.ఆళ్ళ నాని టిడిపిలో చేరికపై నియోజకవర్గం లోని కొంతమంది కార్యకర్తలలో, నాయకులలో అసంతృప్తి, వ్యతిరేకత ఉన్నమాట వాస్తవమే అని,అయినా కోపతాపాలు ఎల్లకాలం ఉండవు అని అన్నారు. నియోజకవర్గం లోని టిడిపి కార్యకర్తలతో, నాయకులతో చర్చించాం,ఇకపై సర్దుకు పోతాం అని అన్నారు.ఆళ్ళ నాని,టిడిపి తీర్థం ఎందుకు పుచ్చు కోవలసి వచ్చిందో రేపు జాయిన్ అయ్యాక ఆయనే క్లారిటీ ఇస్తారు అని ఎమ్మెల్యే చంటి వ్యాఖ్యానించారు.





# వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ ఈఓ సమీక్ష

## - 23 న వైకుంఠ ద్వార దర్శన శ్రీవాణి టికెట్లు విడుదల

## - 24 న ఎస్ఈడీ టికెట్లు విడుదల

(అగ్ని ప్రతినిధి, తిరుమల)

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో వచ్చే ఏడాది జనవరి 10 నుండి 19 వ తేది వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై మంగళవారం సాయంత్రం టీటీడీ ఈవో జె.శ్యామలరావు అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్యతో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏర్పాట్లపై అన్ని విభాగాల అధిపతులతో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ తీసుకున్న ముఖ్య నిర్ణయాలు

- 23న ఉదయం 11 గంటలకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి 10 రోజుల శ్రీవాణి టికెట్లు ఆన్ లైన్ లో విడుదల.
- 24న ఉదయం 11 గంటలకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి 10 రోజుల ఎస్ఈడీ టికెట్లు ఆన్ లైన్ లో విడుదల.
- జనవరి 10 నుండి 19 వరకు పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలు సంబంధించి తిరుపతిలో 8 కేంద్రాలు, తిరుమలలో ఒక కేంద్రంలో ఎస్ఎస్ డి టోకెన్లు కేటాయింపు.
- తిరుపతిలో ఎం.ఆర్.పల్లి, జీవకోన, రామా నాయుడు స్కూల్, రామచంద్ర పుష్కరిణీ, ఇందిరా మైదానం,శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్, తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనంలో టోకెన్ల కేటాయింపు.
- టోకెన్ జారీ కేంద్రాలు వద్ద భక్తులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సీఈకి ఆదేశం.
- టోకెన్లు,టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతి. టోకెన్ లేని భక్తులు తిరుమలకు రావచ్చు. కానీ దర్శన క్యూ లైన్లలోకి అనుమతించరు.
- వైకుంఠ ఏకాదశి రోజు ఉదయం 4.45 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభం.
- వైకుంఠ ఏకాదశి రోజున అధిక రద్దీ కారణంగా ఆలయంలో వేదాశీర్వచనం రద్దు.
- వైకుంఠ ఏకాదశి రోజు ఉదయం 9 నుండి 11 గంటలు వరకు స్వర్ణ రథం.
- వైకుంఠ ద్వాదశి రోజున ఉదయం 5.30 నుండి 6.30 వరకు శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం.
- గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన సదుపాయం ఉండదు.
- వైకుంఠ ఏకాదశి రోజున టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది సమన్వయంతో తిరుమలలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచన.
- ఉదయం 6 నుండి రాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా అన్న ప్రసాదాలు పంపిణీ చేయాలని కేటరింగ్ అధికారులకు ఆదేశం.
- టీ, కాఫీ, పాలు, ఉప్మా, చక్కెర పొంగలి, పొంగలి పంపిణీ.
- లడ్డూ ప్రసాదం కోసం భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా ప్రతిరోజూ అందుబాటులో3.50 లక్షల లడ్డూలు. అదనంగా 3.50 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ ఉంచుకోవాలని ఆదేశం.



# పెన్షనర్లకు అండగా రవీంద్రనాథ్ రెడ్డి

## - సబ్ ట్రెజరీ అధికారి రవికుమార్



అగ్ని న్యూస్, గిద్దలూరు (డిసెంబర్ 17):

గిద్దలూరు. పెన్షనర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యం గా గిద్దలూరు రిటైర్డ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి పని చేస్తున్నారు అని గిద్దలూరు సబ్ ట్రెజరీ అధికారి రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం గిద్దలూరు లోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో నిర్వహించిన పెన్షనర్ల దినోత్సవ వేడుకల సమావేశానికి గిద్దలూరు సబ్ ట్రెజరీ అధికారి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1973 వ సంవత్సరంలో నకారా కృషి చారిత్రాత్మకమని ఆయన కృషి వల్లనే ఉద్యోగులు పదవీ విరమణ తరువాత పెన్షన్ పొందగలుగుతున్నారని,1996వ సంవత్సరంలో దేశంలో 20 లక్షల మంది పెన్షన్ పొందుతుండగా నేడు ఆ సంఖ్య 74 లక్షలకు చేరిందని ఆయన తెలిపారు. గిద్దలూరు జరీ పరిధిలో పెన్షనర్ల సమస్యలను రవీంద్రనాథ్ రెడ్డి ఎప్పటికప్పుడు తన దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి సంఘ అధ్యక్షులుగా ఉండడం అభినందనీయమన్నారు. తదుపరి ట్రెజరీ అధికారి రవికుమార్ ను ఘనంగాసన్మానించి మెమొంటోను అందజేశారు.

# రాష్ట్రంలో భూ రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు!



(అగ్ని ప్రతినిధి,అమరావతి)

రాష్ట్రం లోని పట్టణాలు, గ్రామాల్లో ఒకేసారి భూరిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. దీంతో భూముల విలువ 15శాతం వరకు పెరిగే అవకాశముంది. కలెక్టర్ల ప్రతిపాదనలకు జిల్లా కమిటీల ఆమోదం లభించగా, ఈ నెల 20న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లోని నోటీసు బోర్డుల్లో సవరణ వివరాలు అంటించనున్నారు. 24 వరకు అభ్యంతరాలు, సలహాల స్వీకరణ.. 27న పరిశీలన చేయనున్నారు. కొత్త ఏడాది నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమల్లోకి రానున్నాయి.




# ఏపీ డిప్యూటీ సీఎంకు షాక్..!

- షిప్ సీజ్ చేయడం
సాధ్యం కాదన్న కలెక్టర్




(అగ్ని ప్రతినిధి, కాకినాడ)

ఏపీ డిప్యూటీ సీఎంకు షాక్ ఇచ్చే సంఘటన ఇది. అక్రమ రేషన్ బియ్యం రవాణా చేస్తున్న షిప్ సీజ్ చేయడం సాధ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.కాకినాడ పోర్టులో స్టెల్లా నౌక వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. స్టెల్లా షిప్‌ను సీజ్ చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే షిప్ సీజ్ చేయడం కుదరదని కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ పరోక్షంగా తేల్చేశారు. అసలు రేషన్ బియ్యం ఎక్కడి నుంచి తీసు కొచ్చారు..? ఎక్కడ నిల్వ చేశారనే దానిపై దర్యాప్తు జరుగుతోందని అది తేలే వరకు సీజ్ చేయడం కుదరదని కలెక్టర్ వెల్లడించారు.దీంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఖంగు తిన్నారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)